# మా అబ్బాయి భవిష్యత్తు బాగుపడుతుందా?

మా అభిమాన జ్యోతిష్య వాస్తు పండితురాలు, పూజ్యనీయులు, గౌరవనీయులైన డా॥ ఈదుప్పగంటి పద్మజారాణి గారి దివ్యసుముఖమునకు అనేకానేక నమస్కారాభివందనాలతో వ్రాయునది...

అమ్మా మా రెండవ అబ్బాయి వంగల అశోక్‌కు సంబంధించిన వివరాలు తెలియజేస్తున్నాను. పేరు: వంగల అశోక్,
పుట్టినతేది: 15-10-1981
సమయం: రాత్రి 02-06 ని॥ (తెల్లవారితే 16వ తేదీ శుక్రవారం)
జన్మస్థలం: పెదన

మా అబ్బాయి వంగల అశోక్ ఎం.ఎస్సీ (కంప్యూటర్స్) చదివి హైదరాబాద్‌లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. ఊహించని విధంగా గత జులై 4వ తేదీన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై, తలకు ఆపరేషన్ జరిగి, దేవుని దయవల్ల తమరి ఆశీస్సులతో కోలుకుంటూ వున్నా... ఇప్పటికీ చదవడం, వ్రాయడం, వ్యవహరించడం రాని బాధామయ స్థితిలో వున్నాము. ఒక మంచి జాబ్‌లో చేరాలి అనుకునేలోపు, పెళ్లి సంబంధాలు చూస్తూ పెళ్లి చేయాలి అనుకునేలోపు ఊహించని విధంగా ఈ ఘోర ప్రమాదం జరిగి మా కుటుంబాలు, జీవితాలు అల్లకల్లోలమై చావలేక బ్రతుకుతూ నిరంతరం ఆవేదన, ఆందోళన మధ్య సాగిపోతూ మా జీవన పరిస్థితుల మధ్య వాడి జీవితం ఏ విధంగా ఉంటుందో తెలియడం లేదు.

రిటైర్ అయ్యి... వృద్ధాప్యపు బ్రతుకు ప్రశాంతంగా వుంటుందని భావించిన పరిస్థితులలో ఇలా జరగడం మా ఖర్మ, దురదృష్టం.

అమ్మా! మా అశోక్ ఆరోగ్యరీత్యా బాగుపడతాడా? ఉద్యోగం వస్తుందా? వివాహం జరుగుతుందా? జీవితంలో స్థిరపడతాడా? భవిష్యత్తు ఎలావుంటుంది? మరలా మామూలు మనిషి అవుతాడా? తెలుపగలరు?

– వి.ఎస్.నారాయణ

చాలా ఆర్ద్రతతో, సతమతమయ్యే మనసుతో గుండెలు పిండేట్లుగా వున్న మీ సుదీర్ఘ ఉత్తరం ఎంతో బాధ కలిగించింది. మీరు ఎంతగా వ్యధ చెందుతున్నారో అర్థం అయ్యింది. మంచివాళ్ళకు భగవంతుని ఆశీస్సులతో పాటు మంచి మార్గం చూపే వ్యక్తులు తప్పక దొరుకుతారు. మీ అబ్బాయి జాతకాన్ని సంపూర్ణంగా పరిశీలించాను.

ఈ ప్రమాదం జరిగింది 2011 జులై 4వ తేదీన. ఆ సమయానికి మీ అబ్బాయికి రాహువులో బుధ అంతర్దశ జరుగుతున్నది. అయితే ఆ బుధున్నది బాధకుడైనా కుజ నక్షత్రం చిత్ర. అలాగే రాహువున్నది 'శని' నక్షత్రంలో. మీ అబ్బాయి జాతకానికి ఇబ్బంది కలిగించే దశలు ఇవి. రాహువు వ్యయంలో వున్నాడు. బుధుడు వక్రించాడు. జ్యోతిష్య పరంగా ఇలాంటి దశలు నడుస్తున్నప్పుడు మీరు వ్రాసినట్టుగా ఇబ్బందులు ఉంటాయి. లగ్నంలో బాధకుడు, నడిచే అంతర్దశ, బాధక నక్షత్రంలో శరీరానికి, జ్ఞాపకానికి (బుధ అంతర్దశ)... కారకులు. ఇబ్బంది పెట్టటం వలన బాధ తీవ్రంగా ఉంటుంది. అయితే 2013 మార్చి నుండి కొంచి సులువు. 2014 నుంచి 2017 దాకా రాహువులో శుక్రుడు వస్తాడు. అప్పుడు కొంచెం బాధ వుంటుంది. కానీ, మీరు పాటించండి. వ్యక్తిపై జ్యోతిషంతో పాటుఆ వాస్తు ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అయితే మీరు వుంటున్నది అద్దె ఇల్లయినా, సొంత ఇల్లయినా కూడా 'దక్షిణం' (ముఖ్యంగా దక్షిణాగ్నేయం, దక్షిణ నైరుతిలో ఎంట్రెన్స్ కానీ, ఏదైనా ఇబ్బంది కానీ వుండి వుండాలి.

పైన చూపిన పటంలో X మార్కున్న దిశలు దక్షిణం, దక్షిణాగ్నేయం, దక్షిణ నైరుతి. మీ అబ్బాయి జాతకానికి సరిపోవు. అందులో ఎంట్రెన్స్, ఎక్స్‌టెన్షన్, కట్, క్రాస్, వీధిశూల, టాయిలెట్స్ (దక్షిణం, నైరుతిలో), డౌన్ వున్నా




ఇలాంటి అనుకోని సంఘటనలు ఆ దశలలో జరుగుతాయి అన్నది తెలుసుకోగలరు.

అయితే జ్యోతిష్య పరంగా చూస్తే కూడా తలకి ఆపరేషన్ అన్నారు (మేషం తలని సూచిస్తుంది. ఆ రాశి అధిపతి కుజుడు. ఆ కుజుడు మీ అబ్బాయి జాతకానికి బాధకుడు. లగ్నంలో వున్నాడు. నడిచిన అంతర్దశ కుజుని నక్షత్రంలో వున్న బుధ దశ). ఇవి అన్నీ చూస్తే మీ అబ్బాయి వుండే ఇల్లయినా, అతని వృత్తిరీత్యా వేరే చోట వున నిల్లయినా తప్పనిసరిగా ఈ దక్షిణం సంబంధిత దోషాలతో వుండి వుండాలి. ఈ క్రింద సూచించిన పరిహారాలు తప్పకుండా పాటించండి.

1. దుర్గాదేవి గుడిలో కుంకుమ పూజ (7 మంగళవారాలు).

*దుర్గాస్మృతే హరసిభీతి మశేషజంతో*
*స్వస్థైస్మృతా మతిమతీవ శుభందదసె*
*దారిద్ర్య దుఃఖ భయహంలి కాత్వదన్య*
*సర్వోపకార కరణాయ సదార్ద్ర చిత్తా!*

ఈ శ్లోకాన్ని రోజు 21సార్లు పఠించాలి. అతను "క్రీం అచ్యుతానంద గోవిందా" స్మరణ వినిపిస్తూ వుండండి. అతని గొంతుమీద, తలమీద, చేతి వేళ్ళమీద మీరు గాని, మీ ఇంట్లోవారు గాని నెమ్మదిగా రాస్తూ చెప్పిన "శ్రీ అచ్చుతానంద గోవిందా!" పఠించడం చాలా అవసరం.

2. కుజదోషం వుందని, దానికి విరుగుడు 'పగడం' పెట్టాలని ఎవరైనా చెబితే అది విని పగడం పెట్టినట్లయితే.. వెంటనే తీసెయ్యండి. అది చాలా చాలా ప్రమాదం. కొందరు త్వరగా వివాహం కావాలని, కుజదోషం అని, నడిచే దశ 'కుజ' అని 'పగడం' పెట్టమని చెబుతూవుంటారు. అది సరికాదు. ముఖ్యంగా మీ అబ్బాయి విషయంలో.

3. వీలైతే పుష్యరాగం + కెంపు కలిపి కుడిచేతి ఉంగరం వేలికి పెట్టండి. ఆరోగ్యం తప్పక బాగుంటుంది. త్వరగా కోలుకుంటాడు.

4. ప్రతి శనివారం అతని పేరున గుడిలో కుంకుమపూజ కొన్ని వారాలు చేయించి (అమ్మవారు, సుబ్రహ్మణ్య... ఏదైనా) కుంకుమ అతనికి పెట్టండి.

5. రాహు, బుధ, కుజ జపం చేయించండి.

6. అలాగే వాస్తు ప్రకారం దక్షిణ, దక్షిణాగ్నేయం, దక్షిణ నైరుతి ఇబ్బందిలుగా చెప్పిన నమూన ప్రకారం గమనించి మార్చుకోండి.

7. సొంత ఇల్లయినా, అద్దె ఇల్లయినా తప్పకుండా మార్పులు చేయించుకోండి.

8. గోతులు, నీరు ఏవీ ఆ స్థానాల్లో పనికి రావు.

9. తూర్పు, ఈశాన్యం మాత్రమే అతనికి సరైన దిశలు. ముందు అది చూడండి. అలాంటి ఇంటికోసం నిత్యం ఓ గంట సేపు... "చింతామణి గృహంతస్థా శ్రీమన్నగరనాయనే" అని పఠించడం చాలా చాలా అవసరం. సమస్త వాస్తు దోషాలు పోతాయి.

- డా. ఈదుప్పగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు